## బిజినవేముల్లో చారిత్రాత్మకము
## 30ఏళ్ల చరిత్రను తిరగ రాసిన టిడిపి



**బిజినవేముల(కోవెలకుంట్ల) జూన్ 5,ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలో బిజినవేములు గ్రామంలో ఎంతో చారిత్రాత్మక విజయం సాదించి 30సంవత్సరాల చరిత్ర తిరగవ్రాశారు కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంలో ఎప్పుడో 30సంవత్సరాల క్రితము అక్కడ తెలుగు దేశం విజయం సాదించి ఉండేది దానికి నేడు గజ్జల,వుశేనయ్య,పెద్దవుశేనయ్య, రాదాకృష్ణ, మనోహరు ఫరీఫ్‌ల నేతృత్వంలో తిరిగి పునరావృతము అయింది. 30సంవత్సరాల క్రితము వచ్చిన విజయం ఈ ఎన్నికలో పంచపాండవుల లాంటి వారైన వారి సారథ్యంలో నేడు తిరిగి పార్టికి పూర్వవైభవము తెప్పించారు. అక్కడ మొత్తం 1630ఓట్లు ఉండగా మే 13వ తేదిన జరిగిన ఎన్నికలల్లో 1461ఓట్లు పూల్ చేయించుకున్నారు. అక్కడ ఎన్నిసమస్యలు సృష్టించి రకూడా ఎదురొడ్డి నిలబడి రెండు బూతులు కలిపి 174ట్లో మెజార్టీని తెప్పించుకు 30సంవత్సరాల క్రితము వచ్చిన దానిని తిరిగి పునరావృతము చేశారు. ఇందు కోసం గ్రామానికి చెందిన ప్రజలకు అందరకు వచ్చి పంచపాండువులను ఘనంగా సన్మానము చేసి మిఠాయిలను తినిపించారు. మొత్తం మీద బిజినవేములు గ్రామంబలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో గజ్జలవేశేనయ్య,పెద్దవుశేనయ్య, రాదాకృష్ణ, మనోహరు, సుబ్బరాయుడు, గడ్డం మహేశ్వరరెడ్డి, గడ్డం,అయ్యపురెడ్డి, ఫరీఫ్, అత్తరు ఫరీప్, మాదినేని సురేంద్రచౌదరి, రిటైెండ అర్మి పలుకూరి కృష్ణయ్య, తలారి బాలన్న, యం.చౌడయ్య, తలారి ప్రసాదు, కొపెర్ల వెంకటేశ్వర్లు,వెంకటసుబ్బారెడ్డి, కె.లోఇ్మనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడండి



**చాగలమర్రి ,జూన్ 5, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు చెట్లను నాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతినాయుడు పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రేంజ్ అధికారి శ్రీపతినాయుడు ఆధ్వర్యంలో అహోబిలం బేస్ క్యాంప్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అడవులను ఎవరు ధ్వంసం చేయకూడదని, అడవులకు నిప్పుపెట్టడం లాంటి పనులు ఎవరు చేయకూడదన్నారు. అడవులు అంతరించిపోతే మానవళి మనుగడకు ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. అందువల్ల ప్రతిఒక్కరు చెట్లు పెంచడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ముర్తుజావలి, శ్రీనివాసులనాయుడు, డీవనిపెంట సెక్షన్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సిబ్బంది నాగరాజు, అక్తర్ బాషా, శ్రీనివాసరెడ్డి, సెక్షన్ ఆఫీసర్ రాణెమ్మ, రేంజ్ సిబ్బంది, వనసంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

### భూమా అఖిలప్రియ గెలుపుతో
# తెలుగు తమ్ముళ్ల జోష్
### - మిన్నంటిన సంబరాలు



**చాగలమర్రి ,జూన్ 5, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ అసెంబ్లీ కూటమి అభ్యర్థి భూమా అఖిలప్రియ విజయంతో మండలంలోని తెలుగు తమ్ముళ్లు జోష్‌లో ఉన్నారు. దీంతో ఎక్కడ చూసినా సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. బుధవారం పట్టణంలోని 5వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ కొలిమి ఉసేన్‌వలి ఆధ్వర్యంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు, జనసేన నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్‌బాషా మాట్లాడుతూ ఇది ప్రజల విజయమని తెలుగుదేశం ప్రభుత్వం నిరుద్యోగులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గెలిచిన భూమా అఖిలప్రియ సహకారంతో చాగలమర్రి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దగ్గరకు తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు, సూపర్‌సిక్స్ పథకాలు అందజేస్తామన్నారు. వైసీపీ అరాచక పాలనను ప్రజలు అసహించుకున్నారని ప్రజలు కూటమిని ఆదరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొలిమి మాబాషా, కొలిమి చిన్న ఉసేన్‌వలి, ఉసేన్‌బాషా, 4వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజు, సోను, సుబ్బయ్య, దాదాబీడీ బాషా, ఉసేన్‌పీరా, ముల్లా అజీమ్, నూర్‌బాషా, ముల్లా మౌలాలి, అనిఫ్, ఖాదర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జనసేనానికి శుభవార్త
## సంబరాలు చేసుకున్న జనసైనికులు

**నంద్యాల,జూన్ 5,ప్రభాతవార్తప్రతినిది :** రాష్ట్రంలోతెలుగు దేశం పార్టితో జత కట్టి అదికార వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించిన జనపేన పార్టి మరో శుబవార్త అందింది. ఎన్నికల్లో 21స్థానాల్లో పోటీ చేసి అన్నింట విజయడంకా మ్రోగించిన జనపేన పార్టి కేంద్ర ఎని ్నకల సంఘం తీపి కబురు చెప్పిరు. ఎన్నికలల్లో 21 స్థానాలను కైవశము చేసుకున్న జనసేనాని ముందే సంబరాల్లో ఉండగా ఎన్నికల కమీషన్ మరో తీపి కబురు చెప్పింది, గతంలో అ పార్టిగుర్తు అయిన గాజుగ్లాసును ఎవరికైన ఇవ్వచ్చు అనే రీతి వ్యవహరించిన కమీషన్ నేడు గ్లాసు గుర్తును శాశ్వతముగా జనసేన పార్టికి కేటాయిస్తున్న ఉత్తర్వులు జారీ చేసింది.




# కూటమి విజయ సంబరాలు...



**నంద్యాల విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీల కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఘన విజయం సాధించిన సందర్భంగా నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కళారాధన క్రీడాకార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, టిడిపి నాయకులు డా.రవికృష్ణ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యులుగా ఘనవిజయం సాధించిన మాజీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్‌ను కలిసి శాలువ గజమాలతో సత్కరించి అభినందించారు. ఈసందర ్భంగా రవికృష్ణ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ప్రజాగళం మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్‌తో సహా అని ్న అమలుచేసి ప్రజల సంక్షేమం కోసం కృషిచేస్తుందని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఉద్యోగ అవకాశాలు పెంచి యువత అశలు నేరవేరుస్తుందని, సుపరిపాలన అందిస్తుందని, వివిధ వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారంచూపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తు ఆ దిశలో కాబోయే ముఖ్యమంత్రి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, యువగళం నారా లోకేష్, కాబోయే మంత్రివర్యులు ఫరూక్‌లు కృషిచేస్తారన్నారు. ఈకార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ నాయకులు ఎంపివి రమణయ్య, లయన్స్‌క్లబ్ కార్యదర్శి సోమేసుల నాగరాజు, ప్రముఖ రంగస్థల సినీటివి నటుడు ఎస్ఆర్ఎస్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు పసుపులేటి జనార్థన్, శివరామిరెడ్డి, టిడిపి యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రేపు
## బస్ పాస్ కౌంటర్ పనిచేయదు



**బనగానపల్లె ,జూన్ 5, ప్రభాతవార్త:** ఈనెల 12వ తేది నుండి పాఠశాలలు పున:ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థుల బస్‌పాస్‌ల జారీ కోసం కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నట్లు డిపో మేనేజర్ రవికిషోర్ బుధవారం తెలిపారు. దీంతో ఈనెల 6,7 తేదిల్లో బనగానపల్లె డిపో పరిధిలోని బస్‌పాస్ కౌంటర్ పనిచేయదని తిరిగి 8వ తేది నుండి యథావిధిగా విద్యార్థులకు, ప్రయాణికులకు బస్‌పాస్‌లు, సీజన్ టిక్కెట్లు జారీ చేయబడునని డీఎం తెలిపారు.

## బీసీ జనార్థన్‌రెడ్డికి వెల్లువలా అభినందనలు - అజీత్‌రెడ్డి

**ఆవుకు, జూన్ 5, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బీసీ జానార్థన్‌రెడ్డి 25,566 మెజార్టీతో గెలవడం పట్ల ఆవుకు మండల జనసేన అధినేత అజిత్‌రెడ్డి బుధవారం అభినందనలు తెలిపారు. ఈసార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎమె ్మల్యే బీసీ జనార్థన్‌రెడ్డికి అత్యధిక మెజార్టీరావడంతో ఆయన హర్షం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని ఆర్థికంగా, సంక్షేమంగా అభివృద్ధిచేస్తానని బీసీ జనార్థన్‌రెడ్డి హామి ఇచ్చారని ఆయన తెలిపారు. ఆయన గెలుపుపట్ల నియోజకవర్గంలో జనసేన నాయకులు, టిడిపి నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు. తెలిపారు.

## జగన్ ఓటమి తట్టుకోలేక గుండె అగిన దళితవాసి



**నందవరం, జూన్ 5, ప్రభాతవార్త:** జరిగిన సార్వత్రిక ఎన్నికల ఓట్లను కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా భారీ జగన్ ఓటమి తట్టుకోలేక దళిత కులానికి చెందిన మాల మల్లయ్య గుండెపోటుతో మంగళవారం రాత్రి మరణించారు. కుటుంబ సభ్యులు, బందు మిత్రులు తెలిపిన వివరాల మేరకు కనకవీడు గ్రామంలో స్వగృహం నందు మాల మల్లయ్య టివి వద్ద కూర్చొని టివి చుస్తున్న సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఓటమి భరించలేక గుండెపొటు రావడం జరిగిందన్నారు. తక్షణమే అంబులెన్స్ ద్వారా ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా దారిమధ్యలోనే తన తండ్రి మరణించినట్లు కొడుకు తెలిపారు. ఈవిషయాన్ని తెలుసుకున్న గ్రామ వైసీపీ సీనియర్ నాయకుడు కెఆర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, వైసీపీ ద్వితీయశ్రేణి నాయకులు మాల మల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి వైసీపీ పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో వెంకటరాముడు, మాజీ సర్పంచ్ స్వామిదాసు, పెద్ద ఈరన ్న సారాయి ఈరన్న, చంద్రబాబు నాయుడు, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చాగలమర్రి ,జూన్ 5, ప్రభాతవార్త:** మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా నివారణ జిల్లా సహాయ అధికారి వరప్రసాద్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని డీవనిపెంట పంచాయితీ పరిధిలో ఉన్న చెంచుగూడెంలో మలేరియా మాసోత్సవాల సందర్భంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచుగూడెంలో ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటి ఆవరణంలో మొదటి విడత డీడీటీ పిచికారి చేశారు. అనంతరం మలేరియా సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శివమోహన్, ఆరోగ్య విస్తరణాధికారులు డి.వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, హెల్త్ సూపర్‌వైజర్ బాలస్వామి, సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌ఈపీలు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు భగవద్గీత చదవాలి
### - నందిరెడ్డి సాయిరెడ్డి విశ్వహిందూ పరిషత్



**కర్నూలు విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు భగవద్గీత చదివి హిందూ ధర్మ విశిష్టతను తెలుసుకోవాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి తెలిపారు. ఒక ప్రైవేట్ కళాశాలలో ఏర్పాటు చేసిన బజరంగ్ దళ్ శౌర్య ప్రశిక్షణ వర్గ సమీక్ష సమావేశంలో పాల్గొన్న దాదాపు 200 మంది బజరంగ్ దళ్ కార్యకర్తలకు విశ్వహిందూ పరిషత్ కర్నూలు నగర ఉపాధ్యక్షులు శివపురం నాగరాజు తల్లి నాగరత్నమ్మ చేతుల మీదుగా ప్రతిఒక్కరికి భగవద్గీతను ఉచితంగా అందించారు. ఈసందర్భంగా నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ శివపురం నాగరాజు చేసు ్తన్న సేవలను కొనియాడుతూ ధూపదీప నైవేద్యాలకు నోచుకొని దేవాలయాలకు సాయపడుతున్న శివపురం నాగరాజు సేవ బస్తిలలో గ్రామాలలో యవతకు భగవద్గీతను అందించి భగవద్గీత కంఠస్థ పోటీలను ఏర్పాటు చేయాలని అదేశించారు. కర్నూలు నగర ఉపాధ్యక్షులు శివపురం నాగరాజు మాట్లాడుతూ మా తండ్రి స్వర్గీయ శివపురం సత్యనారాయణ పేరుతో ట్రస్టును ఏర్పాటుచేసి భగవద్గీత ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈసమీక్ష సమావేశంలో బజరంగ్ దళ్‌రాష్ట్ర కన్వీనర్ తూముకుంట ప్రతాపరెడ్డి, రాష్ట్ర కో కనీ ్వనర్ పోలేపల్లి సందీప్, విశ్వహిందూ పరిషత్ నాయకులు సందడి మహేశ్వర్, గోరంట్ల రమణ, ఈపూరి నాగరాజు, బజరంగ్ దళ్ రాష్ట్ర నాయకులు, శేషికుమార్, పెంచల్‌రెడ్డి, రవికుమార్, పిచ్చయ్య చౌదరి, కమ్మయ్య, నీలి నరసింహ, ఈపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ సర్పంచ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జోలాపురం నాయకులు



**బనగానపల్లెరూరల్ ,జూన్ 5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని జోలాపురం గ్రామానికి చెందిన పలువురు కాపు, మైనార్టీ నాయకులు సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి, ఆయన సోదరుడు, బనగానపల్లె గ్రామ పంచాయితీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువలు, పూమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే అది ఒక బీసీ జనార్దన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్మి తేదేపాకు పట్టం కట్టడం జరిగిందని వారు తెలిపారు. కావునా రానున్న రోజుల్లో బనగానపల్లె నియోజకవర్గాని ్న అభివృద్ధి పరుగులు పెట్టించి బనగానపల్లె రూపురేఖలను మార్చి పేదలను అభివృద్ధి పరుస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు శ్రీరాముల బాలకృష్ణ, యాగంటి మాజీ పాలక మండలి సభ్యులు తలారి తిరుమలయ్య, మైనార్టీ నాయకులు కె.బాషా, శ్రీరాముల శేఖర్, పి.హరికృష్ణ, బోయ సుధాకర్, ఎస్.రాంబాబు, హర్షవర్ధన్, శ్రీకాంత్, చాకలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎంపి - పత్తికొండ ఎమ్మెల్యేను కలిసిన వెల్దుర్తి తెదేపా నాయకులు
### - జిల్లా,మండల తెదేపా నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు...

**వెల్దుర్తి,జూన్5,ప్రభాతవార్త :** మాజీ మంత్రి కెఇ ప్రభాకర్‌ను,కర్నూలు తెదేపా ఎంపిగా గెలుపొందిన బస్తిపాటి నాగరాజు,పత్తికొండ నియోజకవర్గంలో గెలుపొందిన ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును బధవారం వెల్దుర్తి మండల జిల్లా,మండల తెదేపా నాయకులు మార్యదపూర్వకంగా కలిసి శాలువ,పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కొందరు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలుపగా,మరికొందరు కర్నూలుకు వెళ్లి శుభాకంక్షలు తెలిపారు.అదేవిధంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డిని,బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడును,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌ను,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డిని వారి అభిమానులు,తెదేపా నాయకులు,కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.రైతుసంఘం నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,తమ గ్రామ తెదేపా కార్యకర్తలతో కలిసి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డిని,కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజును,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును కలిసి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా,మండల తెదేపా నాయకులు మాట్లాడుతూ తెదేపా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రమణీయం.. వాల్మీకి గుహలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** విశేషాలను పరిశీద్దాం..చేయి తిరిగిన శిల్పులు చెక్కిన శిలా ్పలు, శివలింగాన్ని అభిషేకించే నీటి ధారలు, సహజంగా ఏర్పడిన ఆకృతులు అదు ్భతంగా నిలుస్తాయి.

**వాల్మీకి గుహలకు వెళ్లడానికి:** ప్యాపిలి నుండి గుడిపాడు, పిఆర్.పల్లి మీదుగా వాల్మీకి గుహలకు చేరుకోవచ్చు. డోన్ నుండి అయితే కొచ్చెర్వు, హుసేనాపురం,, చంద్రపల్లె, పిఆర్.పల్లి మీదుగా వెళ్లవచ్చు..బనగానపల్లె నుండి గార్లదినె ్న, జలదుర్గం, హుసేనాపురం మీదుగా రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు. గుహలోకి వెళ్ళడానికి ప్రవేశ రుసుం కింద రూ50లను చెల్లించాలి. గుహల వద్ద హోటల్ ఏర్పాటు కాలేదు. కావున పర్యాటకులు తమ వెంట తాగునీరు, తినుబండారాలు తీసుకుని వెళ్ళాలి. 20 సంవత్సరాల క్రితం వెలుగులోకి వచ్చిన వాల్మీకి గుహలను మూడు కోట్ల రూపాయల నిధులతో ప్రభుత్వం అభివృద్ధి చేసింది.

**వాల్మీకి తపస్సు చేసిన గుహలు :**
వాల్మీకి గుహలు సహజ సిద్ధత్వంతో పర్యాటకులను ఆకట్టుకుని ఆలరిస్తున్నాయి. 2004లో వెలుగులోకి వచ్చిన గుహలలో వాల్మీకి మహర్షి తపస్సు చేసినట్లు చెపుతున్నారు. గతంలో ఎంతో వ్యయ ప్రయాసలతో తాళ్ల సహాయంతోఓ గుహలల్లోకి వెళ్ళి రావాల్సిన పరిస్థితి ఉండేది. ప్రజలకు వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రంగా మార్చడానికి ప్రభుత ్వం ముందుకు వచ్చి నిధులను కేటాయించి పర్యాటకులను ఆకట్టుకునే విధంగా అభివృద్ధి చేశారు. గుహలలోకి వెళ్ళడానికి మెట్లను నిర్మించారు.

**గుహలో అద్భుతాలు..ఆశ్చర్యాలు:**
గుహలలోకి దిగడానికి ముందు పై కప్పు మీద ఆవు పొదుగులను పోలిన శిలాజాలు ఆకర్షణగా నిలిచాయి. అపరనైపుణ్యంతో శిల్పులు చెక్కిన శిల్పాలను తలపించే విధంగా ఉన్న శిల్పసంపదను తిలకిస్తూ గుహలలోకి దిగుతుంటే మాటలలో చెప్పలేని అనుభూతి కలుగుతుంది. రంగుల రంగుల కాంతులతో మిరమిట్లు గోల్పే లైటింగ్ సిస్టం ఆకర్షణీయంగా ఉంటుంది. కిందికి దిగిన తరువాత విశాల మైదానంలో మయసభ ప్రవేశాన్ని తలపించే విధంగా సహజంగా వెలిసిన స్వాగత తోరణలు, ధ్వజస్థంభం కనిపిస్తుంది. కాస్త ముందుకు వెళ్ళితే గుహలకుఉ ఇరువైపులా సహజంగా వెలిసిన రుద్రాక్షలు కనిపిస్తాయి. విబూదిని తలపించే విధంగా ఉన్న మట్టి ఉంటుంది. గతంలో అక్కడ
ఉన్న సేలయేరు నీటితో తాగి దాహం తీర్చుకునే వారు. ప్రస్తుతం నీరు కలుషితంగా మారింది.

**శివలింగానికి జలాభిషేకం:**
వాల్మీకి గుహలలో సిద్దంగా ఏర ్పడిన శివలింగం ఆకృతులు ప్రత్యేకత. గుహల పైభాగం నుండి నిత్యం నీటిధార శివలింగంపై పడుతూ అభిషేకం చేస్తున్న దృశ్యాలు పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. సహజ సిద్దంగా ఏర్పడిన నంది ఆకృతిని కూడ చూడవచ్చు. అద్భుతాలలకు ఆలవాలంగా నిలిచిన వాల్మీకి గుహలను ప్రతి వ్యక్తి సందర్శించి ప్రకృతిని అసా ్వదిస్తారని ఆశిద్దాం..

## మా ఫోకస్ అంతా.. అభివృద్ధిపైనే..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, వీరం ప్రసాదరెడ్డి, గిరీశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అభిమానుల తాకిడితో తడిచి ముద్ద అయిన అల్లూరు :**

నందికొట్కూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డిలను అభినం దించేందుకు బుధవారం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో అల్లూరు తెదేపా నేతలతో తడిచి ముద్ద అయింది. మాండ్ర నివాసానికి రెండు కిలోమీటర్ల మేరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. వాహనాల క్లియరెన్స్‌కు సమయం పట్టడంతో చాలా మంది తమ వాహనాలను అక్కడే పెట్టి నడుచుకుంటూ వెళ్లి గిత్తా జయసూర్య, మాండ్ర శివానందరెడ్డిలతో పాటు మాండ్ర సతీమణి మాండ్ర ఉమాదేవిని అభినందించారు.

# హార్టికల్చర్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించండి



**కొత్తపల్లి, జూన్ 5, ప్రభాతవార్త:** మండలంలో హార్టికల్చర్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని ఏపిఓ రేష్మా తెలిపారు. బుధవారం స్తానిక ఎన్.ఆర్.ఇ.జి.యస్.కార్యాలయంలో ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు రైతులు హార్టికల్చర్ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలను వివరించి ఉద్యానవన పంటల వైపు వారిని ఆకర్షించాలన్నారు. మండలానికి ఐటీడీఏ, ఎన్‌ఆర్ఇజిఎస్ ద్వారా 300 ఎకరాల్లో హార్టికల్చర్ పంటల సాగుకు అనుమతులున్నాయన్నారు. ఇప్పటి వరకు 105 ఎకరాలకు ఎస్టిమేషన్ పూర్తి అయిందన్నారు. ఎన్నిక కోడ్ పూర్తి అయిన వెంటనే అనుమతులు వస్తాయన్నారు.

## ఆంజినేయస్వామికి మొక్కులు తీర్చుకున్న ఆర్యవైశ్యులు



**వెలుగోడు, జూన్ 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి, శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విజయం సాధిస్తే స్తానిక శ్రీఆంజినేయస్వామి దేవాలయంలో 305 కొబ్బరికాయలు సమర్పిస్తామని ఆర్యవైశ్యులు మొక్కుకున్నారు. ఎన్నికల ఫలితాల్లో టిడిపి విజయడంకా మోగించడం, ఎమ్మెల్యేగా బుడ్డా రాజశేఖర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడంతో ఆర్యవైశ్యులు బుధవారం ఆలయంలో 305 కొబ్బరి కాయలు కొట్టి ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నారపు శేషిరెడ్డి, మండ్ల శంకర్‌రెడ్డి, మాజీ ఎ.పి.పి.ఎల్లాల కృష్ణుడు, మాజీ సర్పంచ్ మొల్లా అబ్దుల్‌కలాం, జూటూరు శ్రీనివాసులు, లాలం నాగార్జున, మురళీ తదితరులు పాల్గొన్నారు

## తుగ్గలి నాగేంద్ర ఇంటి వద్ద విజయోత్సవ సంబరాలు



**తుగ్గలి, జూన్ 5, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కెఈ శ్యాంబాబు విజయదుందుబి మోగించారు. కెఈ శ్యాంబాబు విజయానికి కృషి చేసిన తుగ్గలి నాగేంద్ర ఇంటి వద్ద నాయకులు, కార్యకర్తల సందడి నెలకొంది. ఉదయాన్నే తుగ్గలి, మామిళ్లకుంట, ముక్కెళ్ల, మారెళ్ల గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన ఇంటి వద్దకు చేరుకుని తుగ్గలి నాగేంద్రకు ఆయన సతీమణి మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మి దంపతులకు శాలువా కప్పి పూలమాలలు వేసి కేకులు కట్ చేసి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. తుగ్గలి నాగేంద్ర గత కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉండి చంద్రబాబు సమక్షంలో తిరిగి టిడిపిలోకి రావడంతో పత్తికొండ టిడిపి గెలుపులో కీలకంగా మారారని అలాగే మండలంలో ఆయా గ్రామాల్లోని వైసిపి, బిసివై పార్టీలకు చెందిన పలువురి నాయకులు, కార్యకర్తలను టిడిపిలో చేరేలా ప్రోత్సహించడంలో సఫలమై టిడిపి విజయానికి కీలకంగా మారారన్నారు.

## పర్యావరణను పరిరక్షించాల్సిన భాధ్యత ఎంతైన వుంది



**నందికొట్కూరు, జూన్ 5, ప్రభాతవార్త:** పర్యావరణను పరిరక్షించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి భాధ్యత ఎంతైన వుందని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరాప్రియదర్శిని, జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య తెలిపారు. బుధవారం అంతర్జాతీయ పర్యవరణ దినోత్సవం సంధర్భంగా స్తానిక కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం జడ్జి మాట్లాడుతు సమాజంలో మొక్కలు మరియు చెట్లను రంక్షించాల్సిన అవశ్యకతను మరియు కాలుష్యాన్ని ఎలా తగ్గించు కోవచ్చునో అనే విషయాలను వివరించారు. అనంతరం రక్షో రక్షతీ రక్షిత హో నినాదంతో అందరు పాటించాలన్నారు. అలాగే ఈ నెల 29న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో సవిల్ కేసలు రాజీతో పరిష్కారించుకోవచ్చునని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలూరులో వైసిపి గెలవడానికి ప్రధాన కారణం తెర్నేకల్ సురేంద్రరెడ్డి



**హొళగుంద, జూన్ 5, ప్రభాతవార్త :** మంగళవారం విడుదలైన ఎన్నికల ఫలితాల్లో ఆలూరు నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి విజయం సాధించారు. అయితే తెర్నేకల్ సురేంద్రరెడ్డి ఆలూరు నియోజకవర్గానికి సంబంధించి వైసిపి ఎన్నికల ప్రచార అబ్జర్వర్‌గా కొనసాగారు. అబ్జర్వర్‌గా ఉన్నప్పటి నుంచి ప్రచారంలో తనదైన శైలిలో ప్రచారం ముమ్మరంగా కొనసాగారు. నియోజకవర్గంలో ప్రజలందరిని కుటుంబ సభ్యులుగా ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేవారు. సురేంద్రరెడ్డి సొంత గ్రామం దేవనకొండ మండలం తెర్నేకల్‌లో 1900లకుపైగా వైసిపికి మెజార్టీ రావడం సురేంద్రరెడ్డి కృషి అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆలూరు నియోజకవర్గంలో వైసిపి గెలవడానికి ప్రధాన కారణం కూడా తెర్నేకల్ సురేంద్రరెడ్డి అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. దేవనకొండ మండలంలో టిడిపి బలంగా ఉన్నప్పటికీ సురేంద్రరెడ్డి ప్రచారంతో బలహీన పడిందని చెప్పవచ్చు. సురేంద్రరెడ్డి ప్రచారంతో నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో ఎన్నికల ప్రచారంలో ముందంజలో దూసుకుపోయిందన్నారు. నియోజకవర్గంలో వైసిపి 2831ఓట్ల మెజార్టీతో విరుపాక్షి గెలిచారు. వీరభద్రగౌడ్ పరాజయం పాలయ్యారు. బుసినే విరుపాక్షి విజయ సాధనకు కృషి చేసిన ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మైపర్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కర్నూలు విద్య, జూన్ 5, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని పర్యావరణంపైనా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పర్యావరణాన్ని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ప్రతిఒక్కరు క్లాత్ బ్యాగ్‌లు వాడాలని పర్యావరణ హితమైనటువంటి ఎలక్ట్రిక్ వెహికల్స్ ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని వక్తలు తెలియజేశారు. ఈసందర్బంగా ఏపీ పొల్యూషన్ బోర్డు కర్నూలుశాఖ వారి సహకారంతో విద్యార్థులకు పర్యావరణంపై వ్యాసరచన వక్తృత్వ డ్రాయింగ్ కాంపిటేషన్స్ నిర్వహించడం జరిగింది. దీనికి గాను పొల్యూషన్ బోర్డు వారు విద్యార్థులకు మెమోంటోలు బహుకరించడం జరిగింది. ఈసందర్భంగా కళాశాల ఫౌండేషన్ డైరెక్టరు డా.సతీష్ విద్యార్థులకు పర్యావరణాన్ని రక్షించాలని అది వారి బాధ్యత అని తెలియజేశారు. ఈసందర్బంగా ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను మైపర్ గ్రౌండ్‌లో నాటడం జరిగింది. ఈమొక్కలను పెంచి వాటిని సక్రమంగా పెరిగే విధంగా చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులదేనని ఈకార్యక్రమం మొత్తం మైపర్ ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టరు డా.స్టెల్లా సతీష్, డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.కాసర్ల సురేష్, డీన్ అఫ్ అకాడమిక్స్ డా.రాజ్‌కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడవాడలా టిడిపి సంభరాలు



**నందికొట్కూరు, జూన్ 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించడం అలాగే నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గిత్తా జయసూర్య ఘన విజయం సాధించడంతో టిడిపి నాయకులు వాడవాడలా సంభరాలు జరుపుకుంటున్నారు. బుధవారం పట్టణంలోని 10, 11 వార్డుల టిడిపి ఇన్‌చార్జీలు బత్తుల కృష్ణారెడ్డి, శీలం లింగమయ్య ఆధ్వర్యంలో భారీగా కేక్ కట్ చేసి, బాణా సంచాకాల్చి స్వీట్లను పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, రామకృష్ణుడు, మహబూబ్‌బాష, వెంకటేష్, దాసు, రవి, మాధవి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటు అనే బ్రహ్మాస్త్రంతో మార్పుకు తీర్పు..!



**తుగ్గలి, జూన్ 5, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గం పత్తికొండ ఎమ్మెల్యేగా కెఈ శ్యాంబాబు అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. దీంతో మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు వెంకటపతి, మాభాష, లక్ష్మినారాయణ, రాజేంద్రగౌడ్, తిమ్మప్పగౌడ్, కోటేశ్వర్‌గౌడ్, చౌదరి, ఉరుకుందుగౌడ్, రామయ్యలతో పాటు మరింతమంది నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని బాణసంచా కాలుస్తూ సంబరాల్లో మునిగితేలారు. దీంతో వారు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును చూస్తే ప్రజల మార్పుకు తీర్పుగా కనిపిస్తోందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కెఈ కుటుంబంతోనే సాధ్యమని మరోసారి నియోజకవర్గ ప్రజలు ఈ తీర్పు ద్వారా రుజువైందన్నారు. సామాన్య ఓటర్లు తీర్పు వైసిపి ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. అనంతరం పత్తికొండ తెదేపా కార్యాలయానికి చేరుకుని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ, హసేనితో పాటు మరింతమంది నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు

## టిడిపి నేత ఇంటి దగ్గర సందడి

:- భారీగా తరలివచ్చిన టిడిపి కార్యకర్తలు

:- కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

:- ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటాం



**పెద్దకడుబూరు, జూన్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో టిడిపి నేత నరవ రమాకాంత్‌రెడ్డి ఇంటి దగ్గర ఆయాగ్రామాల నుండి తరలివచ్చిన టిడిపి కార్యకర్తలతో సందడితో కోలాహలంగా మారింది. టిడిపి నేత నరవ రమాకాంత్‌రెడ్డికి ఆయన సతీమణి మాజీ ఎంపిపి నరవ శశిరేఖకు కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచారు. తదనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, బసలదొడ్డి ఈరన్నలు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించిందన్నారు. వైసిపి నాయకులు చేసిన అరాచకాలు, దౌర్జన్యాల వల్లే ప్రజలు కూటమికి పట్టం కట్టారని చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీలను తప్పకుండా వచ్చే ఐదేళ్లలో అమలు చేస్తామన్నారు. మండలంలో టిడిపి పార్టీకి అన్నిగ్రామాల్లో పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. పార్టీ కోసం గత ఐదేళ్లుగా జెండా మోసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఇక మనకు మంచి రోజులు వచ్చాయని ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత బొగ్గుల ఏసేపు, మీసేవ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ నరసన్న, తలారి అంజి, యంజి నరసన్న, వివిధగ్రామాఆల టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల దగ్గరకే విద్యాకానుక కిట్లు - విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ



**నంద్యాల విద్య, జూన్ 5, ప్రభాతవార్తః** ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని యాజమాన్యం సంబంధించిన పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈమేరకు పాఠశాలలు తెరిచే సమయానికి పాఠశాల దగ్గరకే విద్యాకానుకకు సబంధించిన వస్తువులన్ని కూడ చేర్చాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ ప్రతే ్యక ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్, రఘురాంరెడ్డిలు ఇచ్చిన వినతి మేరకు ఈచర్యలు చేపట్టామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విద్యాకానుక కిట్ల అయిన పాఠ్యపస్తుకాలు, నోట్ పుస్తకాలు, బెల్టు, టై, షూష్, దుస్తులు, పాఠశాల దగ్గరకు చేర్చాల్సి ఉంటుంది. గతంలో పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ దగ్గరకు వెళ్లి సొంత ఖర్చులతో ఆటోలో తెచ్చుకునే వారు ఈపద్దతికి స్వస్తిచెప్పి ప్రభుత్వమే పాఠశాల ప్రాంగణానికి చేర్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం సంతోషదాయకమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, రాష్ట్ర నాయకులు ఈపూరి వెంకటగోపాల కృష్ణ, సోమేసుల చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజామ్ బేగ్‌లు, రాష్ట్ర సాంకేతిక సభ్యుడు గిరిబోయిన నాగేంద్రకుమార్‌లు పేర్కొన్నారు.

# జూన్ నెలంతా వరుసగా పోటీ పరీక్షలు -అభ్యర్థులు బహుపరాక్...



**నంద్యాల విద్య, జూన్ 5, ప్రభాతవార్తః** జూన్ మాసమంతా పాఠశాలలు, కళాశాలలు ప్రారంభంతో పాటుతో వరుసగా పోటీ పరీక్షలు ఉండడం అభ్యర్థులు ఈ అంశాలను తెలుసుకోవాలి. ఈమాసంలో అకాడమిక్ పరీక్షలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలు స్టాఫ్ సెలెక్షన్ కమిషన్‌కు సంబంధించిన పలు పరీక్షలను జూన్ నెలలో నిర్వహించనున్నారు. దీంతో పాటు యూపిపిఎస్సీ ఫారెస్టు డిపార్టుమెంట్ పరీక్షలు, సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలు, ఇంజనీరింగ్ సర్వీసెస్‌తో సహా పలు పరీక్షలు నిర్వహించనున్నారు. ఏపీ లాసెట్, పిజి లాసెట్ పరీక్షలు జూన్ 9న నిర్వహిస్తున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ గ్రూప్-1 పరీక్ష ఈనెల 9న నిర్వహించనున్నారు. యూజిసి నెట్‌పరీక్ష జూన్ 18, స్టాప్‌సెలెక్షన్ కమిషన్‌కు సంబంధించిన జూనియర్ ఇంజనీర్ పరీక్ష ఈనెల 7వ తేదిన, సెలెక్షన్ పోస్టు పరీక్ష జూన్ 24 నుంచి 26వ తేది వరకు నిర్వహిస్తామన్నారు. స్టాప్ సెలక్షన్ కమిషన్ ఎస్ఐ పరీక్ష, ఢిల్లీ పోలీస్ పరీక్ష జూన్ 27 నుంచి 29 వరకు యూపీఎస్ ఇండియన్ ఫారెస్టు సర్వీసు పరీక్ష జూన్ 16న అదేరోజు సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష. యూపిఎస్ఎస్సీ నిర్వహించే ఐఈఎస్, ఐఎస్ఎస్ పరీక్షలు ఈనెల 21 నుంచి 23 వరకు, సైటింస్టు జూన్ 22 నుంచి 23 వరకు, ఇంజనీరింగ్ సర్వీసెస్ మెయిన్ పరీక్ష జూన్ 23న నిర్వహించనున్నారని ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు ప్రకటించారు.

## నీట్ ఫలితాల్లో రావూస్ కళాశాల ప్రభంజనం

**నంద్యాల విద్య, జూన్ 5, ప్రభాతవార్తః** కష్టంతో కాకుండా ఇష్టంతో ఏకాగ్రతతో, క్రమశిక్షణతో చదివితే ఫలితాలు సాధ్యమవుతాయని రావూస్ విద్యాసంస్థల చైర్మన్ ఎఎంవి అప్పారావు, డైరెక్టరు మోనిచంద్రలు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నీట్ ఫలితాలు విడుదల అయిన సందర్బంగా నంద్యాలలోని రావూస్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పేర్కొన్నారు. గత 33 సంవత ్సరాల నుంచి ఈ కళాశాలలో మెడికల్ అకాడమి ద్వారా జాతీయ స్థాయి అధ్యాపక బృందంతో ప్రతే ్యక శిక్షణ ఇస్తున్నామని అందుకు అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు. నీట్‌లో 2024 సంవత ్సరంలో 300 మార్కులకు విదా ్యర్థులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. రావూస్ కళాశాలలో చదివిన విద్యార్థులు 720 మార్కులుకు లీలామమత 676 మార్కులు, చందన 561 మార్కులు, శృతికుమారి 529 మార్కులు, సుబాన్ 470 మార్కులు, నాగ కళ్యాణి 440 మార్కులు, రిజర్వేషన్ క్యాటగిరికి చెందిన 476 మార్కులు సాధించారు. ఈ విద్యార్థులు ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి కళాశాలలో ఇచ్చిన ప్రతే ్యక శిక్షణే కారణమన్నారు. నీట్ అధ్యాపక బృందం, అడ్మిని స్ట్రేటివ్ అధికారి సుంకన్న, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు మార్పుకోసం కూటమి అభ్యర్ధులను ఎన్నుకున్నారు

-కూటమి విజయంలో జనసేన పార్టీ కీలకపాత్ర పోషించింది

-జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్ బాబు



**కర్నూలు విద్య, జూన్ 5, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డియే కూటమి విజయం సాధించిన సందర్భంగా బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో గెలుపొందిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు మార్పుకోసం జనసేన పార్టీ గత మూడు సంవత ్సరాల నుండి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వమని పవన్ కళ్యాణ్ గారి మాటమీద నిలబడి అలోచించి ఓటువేసిన వారికి కృతజ్ఞతతో రుణపడి ఉంటామన్నారు. పవన్ కళ్యాణ్ రూపొందించిన వ్యూహం సక్సెస్ అయిందని జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడడానికి కూటమి విజయానికి జనసేన పార్టీ కీలకపాత్ర పోషించిందని చెప్పుకోచ్చారు. జగన్‌చేసిన అరాచకాలు, దోపిడీలకు ఈరోజు అడ్డుకట్ట పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచిచేసే దిశగా మంచి పాలన అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వెంకప్ప, మంజునాథ్, బజారి, సుధాకర్, సుమలత, షబ్బీర్, సతీష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థసారథి విజయం ప్రజా విజయం

:- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని, జూన్ 5, ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ పార్థసారథి విజయం ప్రజా విజయం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. మంగళవారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో వైసిపి అభ్యర్థి సాయిప్రసాద్‌రెడ్డిపై భారీ మెజార్టీతో ఎమె ్మల్యేగా గెలిచిన డాక్టర్ పార్థసారథిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథిని ఆదోని ఎమ్మెల్యేగా గెలిపించిన ఆదోని నియోజకవర్గ ప్రజలు, తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. బిజెపి, జనసేన, టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలందరు కూడా ఉమ్మడిగా సమిష్టిగా కృషి చేయడం వలనే పార్థసారథిని విజయం వరించిందన్నారు.

## టిడిపికి ప్రజలు పట్టం కట్టడంపై హర్షం



**తుగ్గలి, జూన్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పత్తికొండ నియోజకవర్గంలోని ప్రజలు టిడిపి పార్టీకి పట్టం కట్టడం హర్షణీయమని మామిళ్లకుంట టిడిపి బూత్ కమిటీ ఇంచార్జ్ సలింద్రా ఎల్లప్ప యాదవ్ అన్నారు. పత్తికొండ ఎమ్మెల్యేగా కెఈ శ్యాంబాబు విజయం సాధించడంతో బుధవారం ఉదయం మండల కేంద్రమైన తుగ్గలిలోని శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర స్వగృహం నందు ఆయనకు పూలమాలలు వేసి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. అలాగే పత్తికొండ టిడిపి కార్యాలయం వద్ద పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును కలుసుకుని పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా సలింద్ర ఎల్లప్ప యాదవ్ మాట్లాడుతూ ఏప్రిల్ 13న జరిగిన ఎన్నికలలో జూన్ 4న వెలువడిన ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి పార్టీ ప్రభంజనం సృష్టించిందన్నారు. ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి చేసిందేమీ లేదని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రమంతా అభివృద్ధి చెందుతుందన్నారు.

# 'భళా' నాగిరెడ్డి..

:-ఓటమి ఎరుగని బాలనాగిరెడ్డి..

:-నాలుగవ సారి జయకేతనం ఎగురవేసిన ధీరుడు..

:-అన్ని మండలాల్లోనూ బాలనాగిరెడ్డి ఆధిక్యం..

:-సంబరాల్లో మునిగిన అభిమానం..

:-జనసంద్రంగా మారిన బాలనాగిరెడ్డి నివాసం..



**కోసిగి, జూన్ 5, ప్రభాతవార్త :** తనకు ఓటమి అంటే ఏంటో తెలియదని..బాలనాగిరెడ్డి మరోసారి నిరూపించున్నారు..దీంతో జిల్లాలో ప్రతి రాజకీయనిపుణుడు 'భళా' నాగిరెడ్డి అంటూ మెచ్చుకుంటున్నారు..సార్వత్రిక ఎని కల్లో తిరుగులేని విజయంతో తనకు సాటే లేదనిచాటుకున్నారు..మంత్రాలయం నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో నాలుగవ సారి ఎంఎల్ఎగా గెలిచి వైసీపీ పతాకాన్ని సగర్వంగా ఎగురవేసారు..ఈ సార్వత్రిక ఎన్నికల్లో తన సమీప కూటమి ప్రత్యర్థి మాధవరం రాఘవేంద్రరెడ్డిపై 12,805 ఓట్ల తేడాతో గెలుపు సాధించారు. రాష్ట్రమంతటా కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ హవా కొనసాగుతున్నప్పటికీ కర్నూలుల్లా మంత్రాలయం నియోజకవర్గంలో మాత్రం వైసీపీ ఫ్యాన్ గాలినే కొనసాగింది..గతంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న మంత్రాలయం నియోజకవర్గాల పునర్ విభజనలో భాగంగా కొత్త నియోజకవర్గంగా రూపు దిద్దుకుంది..మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరుతో పాటు ఆదోనిలో ఉన్న కౌతాళం మండలాన్ని కలిపి మంత్రాలయం నియోజక వర్గంగా 2009లో ఏర్పాటు చేసారు.. ఇక అప్పటి నుండి తొలిసారిగా టీడీపీ తరుపున ఎంఎల్గా బాలనాగిరెడ్డి బరి లోకి దిగి అప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దళవాయి రామయ్యపై విజయం సాధించారు.. అలాగే 2014లో జరిగిన రెండో సారి ఎంఎల్ఎ ఎన్నికల్లో బాలనాగిరెడ్డి కాంగ్రెసు తరుపున పోటీ చేసి టీడీపి తరుపున తనకు పోటీగా నిలిచినతిక్కారెడ్డిపై మరోసారి గెలుపొందాడు. ఇక రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి స్థాపించిన వైసీపీలో చేరి మూడోసారి కూడ ఎంఎల్ఎ బరిలోకి దిగారు.. ఈయనకు పోటీగా టీడీపీ తరుపున మరోసారి తిక్కారెడ్డి బలమైన పోటీ ఇవ్వగా అప్పుడు కూడా అత్యధిక మెజార్టీతో బాలనాగిరెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించారు.. తిరిగి నాలుగోసారి మంత్రాలయం బరిలో బాలనాగిరెడ్డి వైసీపీ తరుపున ఎంఎల్ఎగా బరిలోకి దిగగా ఈ సారి మాధవరం రామిరెడ్డి కుమారుడు మాధవరం రాఘవేంద్రరెడ్డి, టీడీపీ తరుపున పోటీ చేసారు.. అయితే ఈ ఎన్నికల్లో కూడా రాఘవేంద్రరెడ్డిపై సుమారు 12,805ఓట్ల మెజార్టీతో నాలుగోసారి విజయం సాధించి ధీరుడిగా నిలిచారు..మంత్రాలయం నియోజ కవర్గం ఏర్పడినప్పటి నుండి బాలనాగిరెడ్డిని ఎంఎల్ఎగా నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తున్నారు..కాగా ఈ సారి జరిగిన ఎన్నికల్లో అధికశాతం ఓటర్లు ఉన్న బీసీలలోని వాల్మీకులకు టీడీపీ తరుపున బీసీకి చెందిన రాఘవేంద్రరెడ్డికి ఇవ్వడంతో పోటీ కాస్తా అనివార్యంఅయింది..దీంతో గెలుపు ఓటమిలు సహజమయ్యాయి..ఈ నేపథ్యంలో గత ఐదారు నెలలుగా బాలనాగిరెడ్డి అనుచరులు,ముఖ్యంగా కోసిగి ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి తన కార్యకర్తలతో కలసి అలుపెరగకుండా పనిచేసి బాలనాగిరెడ్డి అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా టీడీపీ వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు..గ్రామ గ్రామాన, వీధివీధి తిరుగుతూ బాలనాగిరెడ్డి కోసం పనిచేసారు..ముఖ్యంగా బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యులంతాఅలుపెరగకుండ బాలనాగిరెడ్డి గెలుపుకు కృషి చేసారు.. ఫలితంగా ఎన్నికల ఫలితాల్లో వారి శ్రమ కనిపించింది.. బాలనాగిరెడ్డి గెలుపు అనంతరం ఆయన నివాసం వద్దకు వేలాదిగా పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయకులు తరలి వచ్చారు..బాణాసంచా కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ, మిఠాయిలు పంచుకుంటూ, డప్పులు వాయిస్తూ ఇలా సంబరాలు మిన న్నంటాయి.. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలు మరింత బాధ్యతను పెంచారని, తనను నాలుగోసారి ఎంఎల్ఎగా గెలిపించిన ఓటర్లదేవుళ్లకు తలవంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.. ముఖ్యంగా వైసీపీ తరుపున తనపై నమ్మకం ఉంచి మరోసారిఎంఎల్ఎగా టికెట్ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డికి కూడా తన ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు..

## నీకు చేతనైతే నన్ను కొట్టండి..

### - ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి



**ఆదోని,జూన్ 5,ప్రభాతవార్త :** ఆదోని ఎమ్మెల్యేగా డాక్టర్ పార్థసారథి వాల్మీకి మంగళవారం వెలువడిన ఫలితాల్లో విజయం సాధించారు. దీంతో టిడిపి కార్యకర్తలు బయటి వారికి ఎవరికి ఇబ్బందులు కలిగించకుండ ఇంట్లోనే మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. దీనిని ఓర్వలేక వైసిపి నాయకులు పట్టణంలోని 18వ వార్డులో నటరాజు అనే టిడిపి కార్యకర్తపై వైసిపి కౌన్సిలర్ చిన్న మరియు వారి అనుచరులు దాడికి పాల్పడుతుండగా వారి సోదరుడు దాడిని చూసి విడిపించేందుకు నాగసేన పోగా ఆయనపై దాడి చేయడంతో ఆ వ్యక్తి వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గాయపడిన టిడిపి కార్యకర్తను బుధవారం ఎమ్మెల్యే పార్థసారథి హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి అక్కడ జరిగిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేసింది..మాట్లాడింది..నేను కదా అవసరమైతే నన్ను కొట్టండి పట్టణం నుంచి తరిమేయాలనుకుంటే నాతో తలపడండని నా కార్యకర్తలపై ఎందుకు దాడులు చేస్తారని ఈ ఆనవాయితీని మానుకోవాలన్నారు. అలాగే పోలీస్ అధికారులు దర్యాప్తు చేసి అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని భాదితులకు న్యాయం చేయాలన్నారు.

## బ్రహ్మణ సంక్షేమానికి కృషి చేయండి



**కర్నూలు విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** కర్నూలు శాసన సభ్యులుగా ఎన్నికైన టీజీ భరత్‌ను ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు యన్ వెంకటరామరాజు కలిసి బ్రహ్మణ సంక్షేమానికి కృషిచేయాలని కోరారు. ఈసందర భంగా శాసన సభ్యులుగా ఎన్నికైన టీజీ భరత్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కర్నూలు నగరంలో బ్రహ్మణుల సంక్షేమానికి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని టీజీ భరత్‌ను కోరారు. ఈకార్యక్రమంలో బ్రహ్మణ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

# పర్టిలైజర్స్‌లో నాణ్యతపై అనుమానాలు

### : నష్టపోతున్న అన్నదాతలు..దోపిడి చేస్తున్న వ్యాపారులు

### : తూతుమంత్రంగా అధికారుల తనిఖీలు..చర్యలు




**ప్యాపిలి జూన్5(ప్రభాతవార్త):** వ్యవసాయాధారిత దేశంలో అన్నదాతలకు వ్యవసాయ సాగు కష్టాలు తీరడం లేదు. దుక్కి మొదలు పంటల విక్రయాల వరకు అడుగడుగునా దళారుల రాజ్యం నడుస్తోంది. పంటల సాగుకు అవసరమైన విత్తనాలు అమ్మే వ్యాపారులు కోటిశ్వర్లుగా మారుతుంటే పోలాలను నమ్ముకుని సాగు చేసే రైతులు మాత్రం అప్పుల పాలవుతున్నారు. పంటలకు సోకే తెగుళ్ల నివారణకు వాడుతున్న పర్టిలైజర్స్ నాణ్యతపై అనుమానాలు కలుగుతున్నాయి. నిర్ధారిత ఆధారాలు లేకుండనే పేరు ఊరు లేని కంపెనీలకు చెందిన పర్టిలైజర్స్‌ను అధిక ధరలకు రైతులకు విక్రయిస్తున్నారు. కోనుగోలు చేసిన అన్నదాతలకు బిల్లులు కూడ తెల్లకాగితంపై రాసి ఇస్తున్నారు. డిజిటల్ బిల్లులు ఇస్తే ఒక వేళ నష్టపోతే పరిహారం పోందే వీలు లేకుండ చేయడం కోసం వ్యాపారస్తులు డిజిటల్ బిల్లుల స్థానంలో తెల్లకాగితాల బిల్లులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. నాసిరకం, కల్తీ మందులతో నష్టపోయినప్పటికి పరిహారం కోసం రైతుల పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. వ్యవసాయాధికారులు మాత్రం అడపదడప తనిఖీలు నిర్వహించి బిల్లులు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వెళ్ళిపోవడం తప్ప చేసిందేమి లేదని రైతులు చమత్కరిస్తున్నారు. షాపులలో విక్రయించే ఎరువులు, రసాయనాల నాణ్యత, ధరలు తెలిపే బోర్డులు కూడ యజమానులు పెట్టడం లేదన్నది జగమెరిగిన సత్యం. పర్టిలైజర్స్ నిర్వహకులుపై పిర్యాదు చేసినప్పటికి వ్యవసా యాధికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తూ కాలయాపన చేస్తు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్టిలైజర్స్ షాపుల యజమా నులతో అధికారుల చేతివాటాలు ప్రదర్శిస్తున్నారనే వాదనలు ఉన్నా యి. డిజిటల్ బిల్లులు ఇవ్వరు..ఏ కంపెనీ మందులో తెలియదు..మందుల నాణ్యత తెలియదు..షాపుల వారు ఇచ్చిందే తీసుకుని వెళ్ళుతున్నామని అన్నదాతలు వాపోతున్నారు. పంటలను మందులు పని చేస్తున్నాయో లేదో తెలియదు..వేల రూపాయలను రసాయనిక మందుల కోసం ఖర్చు చేస్తున్నామని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల మేరకు పర్టిలైజర్ షాపులను నిర్వహించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, రసాయనిక మందులను విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరారు.

## బాలనాగిరెడ్డి గెలుపుపై వైసిపి కార్యకర్తలు సంబరాలు

:- సైకిల్‌ను తుక్కు తుక్కు చేసి బాణసంచా కాల్చి కేరింతలు

:- ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలువురు వైసిపి నాయకులు



**పెద్దకడుబూరు,జూన్ 5,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వరుసగా నాలుగోసారి విజయం సాధించడంతో మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ఎస్‌సి కాలనీ నందు ఓల్డ్ ఆది ఆంధ్ర పాఠశాల దగ్గర ప్రధాన రోడ్డుపై వైసిపి కార్యకర్తలు సైకిల్‌ను తుక్కు తుక్కు చేస్తూ టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. మంత్రాలయం గడ్డ బాలనాగిరెడ్డి అడ్డా అంటూ నినాదాలు చేస్తూ ఫ్యాన్‌కు ఇక్కడ తిరుగులేదని సైకిల్ ఈడ్చి పారేశారు. జై బాలనాగిరెడ్డి నాలుగోసారి 12వేల మెజార్టీతో విజయం సాధించి తిరుగులేని నాయకుడు అయ్యారన్నారు. టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేకపోతే ప్రజలు క్షమించరన్నారు. ఎమ్మెల్యే గెలుపుపై మండలంలో ఆయా గ్రామాల్లో వైసిపి కార్యకర్తలు బాణాలు కాల్చి,స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు సురేష్,జక్కయ్య, రవి, దినకర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పీకలబెట్ట,బాపులదొడ్డి,గవిగట్టు, పులికనుమ, బసలదొడ్డి,చిన్నతుంబళం,కంబలదిన్నె,జాలవాడి,హెచ్ మురవని,దొడ్డిమేకల తదితర గ్రామాల్లో వైసిపి నాయకులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## భూమా కుటుంబంతోనే అభివృద్ధి సాధ్యం



**చాగలమర్రి ,జూన్ 5, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ అభివృద్ధి చెందాలంటే అది ఒక భూమా కుటుంబానికే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ అసెంబ్లీ కూటమి అభ్యర్థి భూమా అఖిలప్రియ గెలుపును పురస్కరించుకుని ఆమె సోదరుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిని కలిసి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సల్ల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ భూమా కుటుంబం గతంలో ఆళ్లగడ్డ తాలుకాను ఎంతో అభివృద్ధి చేసిందని ఇప్పుడు కూడా అభివృద్ధి జరగాలంటే ఒక భూమా కుటుంబంతోనే సాధ్యమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు భూమా అఖిలప్రియ ద్వారా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలందరికి అందుబాటులోకి భూమా అఖిలప్రియ తీసుకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయుసీ రాష్ట్ర టీఎన్‌టీయుసీ కార్యదర్శి గుత్తి నరసింహులు, వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి, టైలర్ అనిల్, నూర్‌బాషా, రమణ, బాల దస్తగిరి, కామిశెట్టి రమేష్, జమాల్‌వలి, మోహన్‌శెట్టి, ఉసేన్‌బాషా, కసినేని ఓబులేసు, నాగార్జున, వలి, చోటు, నరేంద్ర, సమ్మద్, నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు పర్యావరణానికి రక్ష..



**మిడుతూరు, జూన్05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డాక్టర్లు తిరుపతి, శారదలతో పాటు వైద్య సిబ్బంది మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ మానవాళికి మెరుమైన పర్యావరణం ఎంతో అవసరమని, దానిని మనం కాపాడుకుంటూ భవిష్యత్ వారికి ఆరోగ్యకరమైన వాతావరనం అందించాలంటే ప్రతిఒక్కరూ మొక్కలను నాటాల్సిన అవసరం ఉందన్నారు. మానవాళికి చెట్లు ఎంతో మేలు చేస్తుందని, వాతావరణ స్థితిగతులకు మూలం చెట్లు అన్నది ప్రతిఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందన్నారు. మండుటెండలో ఒక అడుగు మేరకు చెట్ల నుంచి మనకు లభించే నీడ లభించినా ఎంతో ఉపశమనం పొందుతామన్నారు. అంతేగాకుండా చెట్లు మనం పెంచడమే కాదు ఇతరులు చెట్ల పెంపకంపై దృష్టి సారించేలా వాటి ప్రాధాన్యత వివరించి ప్రతిఒక్కరూ పర్యావరణం కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మూర్తుజావలి, ప్రశాంతి, రామ తులసమ్మ, రత్నమ్మ, శ్యామలమ్మ, గీత, సత్యనారాయణ, జబీన్, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులను వేధిస్తున్న తాగునీటి కొరత....

### - అరకొర సౌకర్యాలు...- పట్టించుకునే నాథుడు ఎవరు...?



**ఆదోనిలీగల్, జూన్05, ప్రభాతవార్త;** రాష్ట్రంలోనే రెండవ ముంబాయిగా పేరుపొందిన ఆదోని పట్టణంలోని రైలే వ్స్టేషన్‌లో రైల్వే ప్రయాణకులకు తాగునీటి సౌకర్యం పూర్తిగా కరువయ్యిందని పేర్కొనవచ్చు. దీనికి కారణం సంబంధిత రైలే వ్స్టేషన్ అధికారులే అని రైలే వ ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా రెండవ ముంబాయిగా పేరు పొందిన ఆదోనిలోనే రాబోయే కాలంలో ఆదోని రైలే వ్స్టేషన్‌ను అద్భుతరీతిలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కానీ ఈ మధ్యకాలంలో రైలే వ స్టేషన్‌లలో ప్రయాణకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం దేవుడు ఎరుగు. అరకొర సౌకర్యాలు సైతం రైలే వ అధికారులు సమకూర్చడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. స్థానిక ఆదోని రైలే వ స్టేషన్‌లో నూతన మరమ్మతులు జరుగుతున్నాయి. సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం అడ్రస్ లేని అనామకుడిగా గుంతకల్లులో ఉంటున్నారని సమాచారం. ఏమైనా రైలే వ ప్రయాణకులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి వారిని ఆదుకోవడంలో రైలే వ్శాఖ ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇటీవల కాలంలో రైలే వ్శశఖ కాస్త అజాగ్రత్త కారణంగా సంబంధిత రైలే వ్శాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారు. రైలే వ ప్లాట్ ఫాంలు శుభ్రపరచడంలో కూడా అజాగ్రత్త వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెత్తా చెదారం డస్ట్ బిన్స్ సైతం రైలే వ్స్టేషన్‌లో ఉండగా వీటికి సైతం కొంత నగదును వసూలు చేస్తున్నట్లు సమాచారం. రైలే వ అధికారులకు నెలనెల రావాల్సిన జీతం మాత్రం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వారి చేతుల్లోకి చేరుతుంది. వారి విధుల్లో మాత్రం అలసత్వం, అజాగ్రత్త లోపించిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఏదేమైనా సంబంధిత రైలే వ్శాఖ అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## టిడిపి నాయకులు సంబరాలు



**పత్తికొండ, జూన్ 5,ప్రభాతవార్త :** మంగళవారం విడుదలైన అసెంబ్లీ ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో తెదేపా నాయకులు,కార్యకర్తలు సంబరాల్లో మునిగితేలారు. పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన కెఈ శ్యాంబాబు బుధవారం కర్నూలు నుండి పత్తికొండకు చేరుకోగా తెదేపా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు బాణాసంచా పేల్చి పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్దంభాల కూడలి వరకు ర్యాలీగా వచ్చి నాలుగు స ంబాల కూడలి వద్ద కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం కెఈ శ్యాంబాబు స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని తెదేపా నాయకులు అడ్వకేట్ సురేష్,పుండుకూర బ్రహ్మయ్య,కందనాతి భాస్కర్, క్రాంతి,తేజ,పర్ల ప్రకాష్,బిటి పవన్,సింగం శీను,పీరా హుసేన్,హరినాథ్,ఎరుకల రామాంజనేయులు, ఉరుకుంద యాదవ్,ఉప్పర బాలప్ప,శ్రీనివాసులు,గ్రామీణ ప్రాంతాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలిక అదృశ్యం

### - కేసు నమోదు

**బనగానపల్లె ,జూన్ 5, ప్రభాతవార్త :** పట్టణంలోని పెండేకంటినగర్‌లో నివాసముంటున్న ఓ బాలిక అదృశ్య



మైనట్లు బాలిక తల్లి ఫిర్యాదు చేసిందని బనగానపల్లె పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెండేకంటినగర్‌లో నివాసముంటున్న తలారి సావిత్రి కుమార్తె తలారి శాంతమని అనే బాలిక 3వ తేది బయట అంగటికని బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదన్నారు. బాలిక బంధువులు, స్నేహితులను విచారించినా ఆచూకీ లభించలేదని దీంతో తల్లి సావిత్రి బుధవారం ఫిర్యాదు చేసిందని ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.